
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 209 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.23.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# నేడు 'దేవాదుల'ను సందర్శించనున్న సీఎం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం దేవాదుల ప్రాజెక్ట్‌ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2.15 గంటలకు మహబూబాబాద్ మండలం రెడ్యాలకు చేరుకుంటారు.

కాంగ్రెస్ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీవీ చైర్మెన్ వెన్నం విజయ్ కాంత్‌రెడ్డి సోదరుల తండ్రి రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు సీఎం రెడ్యాల గ్రామానికి వెళ్ళనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రెడ్యాల నుంచి బయలుదేరి 3.30కు దేవాదుల ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్‌ను పరిశీలించి అనంతరం ఇంజినీర్లతో సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

# బీజేపీ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోంది: కాంగ్రెస్ నేత వీహెచ్




హైదారాబాద్: అమృత్ తెలంగాణ:దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనలను తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తాము శక్తిమేర అన్ని విధాలా కృషి చేశామని, కులగణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మరింత న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఇటీవల రాజధాని ఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' నిర్వహణ తీరుపై వి.హనుమంత రావు అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో ప్రతిపక్ష నేతలకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

# నేడు టీజీసెట్ -2026



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం టీజీసెట్-2026 ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. 2026-27లో గురుకులాల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈ పరీక్షను రాసేందుకు 1,82,061 మంది దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం రాష్ట్రంలో 492 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు టీజీ సెట్ చీఫ్ కన్వీనర్, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్)కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురుకుల సంస్థలు అందిస్తున్న నాణ్యమైన, విలువల ఆధారిత విద్యపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను పరీక్షకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# నమో భారత్ రైలును ప్రారంభిన ప్రధాని మోడీ




మీరట్ : అమృత్ తెలంగాణ:ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం మీరట్‌లో నమో భారత్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్), మీరట్ మెట్రోను ప్రారంభించారు. నమో భారత్ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో డిజైన్ చేసిన భారతదేశపు మొట్టమొదటి ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్. ఇది ఢిల్లీని ఘజియాబాద్, సాహిబాబాద్, మోదినగర్, మీరట్ వంటి ఉత్తరప్రదేశ్ నగరాలతో కలుపుతుంది. ఈ రైలు ఢిల్లీ, మీరట్ మధ్య ప్రయాణ సమయాన్ని ఐదు గంటల నుంచి 45-50 నిమిషాలకు తగ్గిస్తుంది. మీరట్ మెట్రో భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన స్థానిక మెట్రో రైలు వ్యవస్థ. ఇది గంటకు 120 కిలోమీటర్ల గరిష్ట ఆపరేటింగ్ వేగంతో మీరట్ సౌత్, మోడిపురం మధ్య నడుస్తుంది. మీరట్ మెట్రో నమో భారత్ ఆర్ఆర్‌టిఎస్‌కు చెందిన మౌలిక సదుపాయాలపైనే పనిచేస్తుంది. ఇది ప్రయాణికులకు ప్రాంతీయ, నగరం లోపల సేవలను సులభంగా మార్చుకోవడానికి వీలు కల్పిస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రధాని మోడీ శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్ నుండి దీన్ని ప్రారంభించారు. గతంలో సూర్యాస్తమయం తర్వాత నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాలు ఇప్పుడు ఆధునిక, సురక్షితమై, సమర్థవంతమైన రవాణా వ్యవస్థలతో అనుసంధానించామని మోడీ పేర్కొన్నారు. శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని, ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణం లభిస్తుందని ఆయన అన్నారు. రెండు రైలు ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత, మోడీ మీరట్ సౌత్ స్టేషన్‌కు మెట్రోలో ప్రయాణించి విద్యార్థులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నమో భారత్ ఆర్ఆర్‌టిఎస్ ప్రత్యేకతలు

నమో భారత్ ఆర్ఆర్‌టిఎస్ కొత్తగా ప్రారంభించిన విభాగాలు ఢిల్లీలోని సరారు కాలే ఖాన్, న్యూ అశోక్ నగర్ మధ్య 5 కిలోమీటర్ల దూరం, అలాగే ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ సౌత్ నుండి మోడిపురం వరకు 21 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. అయితే ఢిల్లీ-మీరట్ మధ్య ప్రయాణ సమయాన్ని 45-50 నిమిషాలకు తగ్గిస్తుంది. ఈ కారిడార్‌లోని శతాబ్ది నగర్, బేగంపుల్, మోడిపురం మీరట్‌లోని మూడు నమో భారత్ స్టేషన్లు. మీరట్ మెట్రో నమో భారత్ ఆర్ఆర్‌టిఎస్ మౌలిక సదుపాయాలపైనే పనిచేస్తుంది. మీరట్ మెట్రో గంటకు 120 కిలోమీటర్ల ఆపరేటింగ్ వేగంతో అత్యంత వేగవంతమైన మెట్రోగా పని చేస్తుంది. ఇది మొత్తం దూరాన్ని కేవలం 30 నిమిషాల్లో కవర్ చేస్తుందని అధికారులు తెలిపాం

# కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశారు.. సీఎం రేవంత్ ధ్వజం




ములుగు, అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కాళేశ్వరం పైనే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇవాళ(ఆదివారం) ములుగు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టుని సందర్శించారు. దేవాదుల పనుల పురోగతిపై అధికారులతో సీఎం రేవంత్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల తరలింపు అంశంపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళ్లు, నిధులు బాగానే ఉన్నాయని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే.. వివాదాలే ఉండేవి కావని చెప్పుకొచ్చారు. 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే సమస్యే ఉండేది కాదని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. రూ.6 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన దేవాదుల.. ఇవాళ రూ.18 వేల కోట్ల వ్యయానికి చేరిందన్నారు. ప్రాజెక్టుల కోసం భూసేకరణకు నిధుల కొరత ఉందన్నారు. భూ సేకరణ కోసం నిధులు వెతుక్కునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు.

# నార్త్ చెన్నై నియోజకవర్గం నుంచి టీవీకే చీఫ్ విజయ్ పోటీ



చెన్నై, అమృత్ తెలంగాణ: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతూ అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. టీవీకే చీఫ్ విజయ్ ఉత్తర చెన్నైలోని ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు ఆ పార్టీ ఎన్నికల ప్రచార నిర్వహణ కార్యదర్శి ఆధవ్ అర్జున ఆదివారంనాడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నలుమూలలా పర్యటించి ప్రజలకు చేరువయ్యేందుకు విజయ్ సన్నాహకాలు చేసుకుంటున్నట్టు చెప్పారు. నార్త్ చెన్నై వెనుకబాటుకు డీఎంకేనే కారణమని విజయ్ తరచు ఆరోపిస్తున్నారు.

పెరంబూర్ నుంచి పోటీకి తీర్మానం


టీవీకే చీఫ్ విజయ్‌ను పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సిందిగా కోరుతూ చెన్నైలో ఆదివారంనాడు జరిగిన టీవీకే కార్యకర్తల సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ తీర్మానాన్ని ఆధవ్ అర్జున ప్రవేశపెట్టారు. ఆయన ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, కార్యకర్తల అభీష్టాన్ని దళపతి విజయ్ దృష్టికి తీసుకువెళ్తామని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఆనంద్ తెలిపారు.

మే10వ తేదీకి ముందే ఎన్నికలు

234 అసెంబ్లీ నియోజకవర్గాలున్న తమిళనాడు అసెంబ్లీకి మే 10వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి.

# జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ :అమృత్ తెలంగాణ: :జమ్ముకాశ్మీర్‌లోని కిష్త్వారా జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఆదివారం ఉదయం ఛత్రో అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రతాదళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించినట్లు అధికారులు తెలిపారు. వివరాల ప్రకారం.. జైషే మొహమ్మద్ సంస్థకు చెందిన ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులు అటవీ ప్రాంతంలో దాగున్నారన్న నిఘా వర్గాల (ఐబి) సమాచారం మేరకు భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి.



# మార్చి 31లోగా నక్సలిజం అంతం : అమిత్ షా



గువహతి :అమృత్ తెలంగాణ:దేశంలో మార్చి 31 లోగా నక్సలిజాన్ని అంతమొందుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. 87వ సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో ఆయన పాల్గన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకాశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ దళాలు కీలక పాత్ర పోషించినట్టు చెప్పారు. అక్కడ రాళ్లు రువ్వే ఘటనలు సున్నాకు పడిపోయినట్టు తెలిపారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లోనూ వర్గ హింసను ఆ దళాలు కట్టడి చేసినట్టు చెప్పారు. కేవలం మూడేండ్లలో మావోయిస్టుల వెన్ను విరిచినట్టు సీఆర్పీఎఫ్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అభినందించారు. సీఆర్పీఎఫ్‌పై నమ్మకంతో విశ్వాసంగా చెబుతున్నాననీ, దేశంలో 2026 మార్చి 31వ తేదీ వరకు నక్సలిజాన్ని నిర్మూలించనున్నట్టు ఆయన తెలిపారు

## రోడ్డు ప్రమాద ఘటనపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు -- ASP నిర్మల్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మొన్న జరిగిన ఒక ఘటనలో కారులో వెళుతున్న వారు ఒక వ్యక్తిని ఢీకొనడంతో అతని కాలికి గాయం అయింది. అక్కడే ఉన్న మరో వ్యక్తి కారులో ఉన్న వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ, "చూసుకుని వెళ్లాలి కదా" అని వాగ్వాదానికి దిగాడు. అనంతరం కోపంతో కారును డ్యామేజ్ చేశాడు. పోలీసులకు ఫిర్యాదు అందిన వెంటనే ఇరుపక్షాలపై వేర్వేరుగా కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రమాదానికి కారణమైన కార్ డ్రైవర్‌పై ఒక కేసు, కారుపై దౌర్జన్యం చేసి కారును డ్యామేజ్ చేసిన వ్యక్తిపై మరో కేసు నమోదు చేయబడింది. ఇద్దరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతున్నాయి. ఈ సాధారణ రోడ్డు ప్రమాదాన్ని రెండు వర్గాల మధ్య జరిగిన ఘటనగా చూపిస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఇలాంటి అసత్య ప్రచారం చేసి ప్రజల్లో అపోహలు కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి.

## ఇందిరమ్మ ఇళ్లపై దళారీల కన్ను.

### ప్రభుత్వం దగ్గర లబ్ధిదారులు - దళారీల దగ్గర బాధితులు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 22, పేదవాడి కల నెరవేర్చాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి లబ్ధిదారుడు, బాధితుడుగ మారుతున్న వైనం జగిత్యాల జిల్లా ,మల్లాపూర్ మండలం ప్రతి గ్రామంలో తారసపడుతుంది. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో బహిరంగ సభల్లో ఇందిరమ్మ ఇళ్లనుద్దేశించి మాట్లాడుతూ పరిమితులకు వ్యతిరేకంగా అధిక ధరలు వసూలు చేసి పేదవాడి నడ్డి విరిస్తే అటువంటి వారిపై తగిన చర్యలు తప్పవని చెప్పినా కూడా వారి తీరు మారట్లేదు. ముఖ్యంగా ప్రభుత్వం ద్వారావచ్చే5లక్షలు ,ఇటుక,ఇసుక,కంకర,సెంట్రింగ్ ,సూతారి అంటూ ప్రతి దాంట్లో,ప్రతి దశలో ఒక సిండికేట్ గా ఏర్పడి ఈ దళారి వ్యవస్థ తన్నుకుపోతుందని ,అంతేగాక కొందరైతే డబ్బులు ముందే తీసుకొని అనుకున్న సమయంలో పనులు పూర్తిచేయక పోవడంతో బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని , దీనికి సంబంధించిన అధికార యంత్రాంగం వీటిని నియంత్రించక పోగా తమకేమీ పట్టనట్టు వైఖరి ప్రదర్శిస్తుందని బాధితులు వాపోతున్నారు. ఇలాంటి సిండికేట్ విధానంతో అడ్డగోలుగా ధరలు వసూలు చేస్తున్నంతకాలం,అభివృద్ధి జరగాలంటే అన్యాయం అరికట్టనంత కాలం , పేదవాడి ఆత్మ గౌరవానికి ,ఆర్థికంగా బలపడడానికి ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టినా, "ప్రభుత్వం దగ్గర లబ్ధిదారుడుగా ఉన్నవ్యక్తి ,దళారీల దగ్గర బాధితుడే అవుతాడు." ఇలాంటి వ్యవస్థపై అధికారులు ,ముఖ్యంగా స్థానికనాయకులు దృష్టి సారించాలని లబ్ధిదారులు/బాధితులు కోరుతున్నారు.

## కొన్ని గ్రామాల్లో ఇంకా మొదలవ్వని పాలన .

### బడ్జెట్ లేదు అని చెప్పడానికా మిమ్మల్ని ఎన్నుకుంది ...ప్రజలు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 22, మల్లాపూర్ మండలంలో కొన్ని గ్రామాల్లో సర్పంచ్ ల పరిపాలన ఇంకా మొదలు కాలేదేమో అనిపిస్తుంది. నన్ను గెలిపిస్తే మీ వార్డుకు సీసీ రోడ్లు వేయిస్తా,నూతనంగా మురికి కాలువలు నిర్మిస్తా , చెడిపోయిన రోడ్డు బాగుచేయిస్తా, మీ యొక్క సంఘాలకు భవన నిర్మాణానికి కృషి చేస్తా అంటూ ప్రగల్భాలు పలికి ఎలాగైనా గెలవాలని తన పదవి విధి విధానాలు ఏంటని తెలియకుండా ఎంఎల్ఏ స్థాయిలో ఊదరగొట్టి ,తీరా చూస్తే ఏమి చేయలేని స్థితిలో అడిగితే బడ్జెట్ లేదు అనే నాయకులను నిలదీయాల్సిన రోజు దగ్గర్లోనే ఉందని ప్రజలు భావిస్తున్నారు. గత నాయకులను కాదని ప్రజలు మీకు అవకాశం ఇచ్చారంటే ,మీరు వారికంటే బాగా చేస్తారని అంతే గానీ పేపర్ల తో సర్దేయమని కాదు . మిమ్మల్ని ఎన్నుకుంది గత నాయకులు వేసిన రోడ్డు మీద నీళ్ళు చల్లమని కాదు చెడిపోయిన ఆ రోడ్డు భాగుచేయమని,గతం లో కట్టిన మురికి కాల్వల మురికి తీస్తే మీపని అయిపోయినట్టు కాదు చెడిపోయిన వాటిని మరమ్మతులు చేయమని,ప్రతి గ్రామంలో పల్లె దవాఖానాలు పూర్తి కాలేదు,ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలున్నాయని ఉపాధ్యాయులు పదే పదే అడుగుతున్నారు . కొన్ని గ్రామాల్లో ఐతే ఏ ఒక్కటి మొదలు పెట్టలేదు. అడిగితే బడ్జెట్ లేదు అని చెప్పడానికా మిమ్మల్ని ఎన్నుకుంది .పనులు సంగతి దేవుడెరుగు కనీసం ఆదిశగా అడుగులు పడట్లేదు.మీరు ఒంటరిగా ఉన్నప్పుడు ఆత్మ పరిశీలన చేసుకోండి ఎలక్షన్ గెలవాలన్న తుత్తర లో మీరు ఏమేమి హామీలిచ్చి గెలిచారో, అప్పుడర్థవుతుందని ప్రజలు అడుగుతున్నారు.. బస్సుల్లో, రైళ్లలో ప్రభుత్వ ఆఫీసుల్లో స్త్రీలను గౌరవిద్దాం వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చునిద్దామంటూ ప్రగల్భాలు పలికే నాయకులు అధికారం కోసం మాత్రం వారిని వెనక్కి నెట్టేస్తూ తమ ఇంటి సభ్యుల్లో ఒకరైన భర్తనో,కొడుకో పెత్తనం చెలాయిస్తుండడం స్త్రీ జాతి ఔన్నత్యాన్ని అవమానించడమేనని ఈ సంస్కృతి మారాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేటి నుండి రెండవ దశ అరైవ్ అలైవ్ -- 2026" ఉద్యమం ప్రారంభం

### రోడ్డు ప్రమాదాల తగ్గింపే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : వారం రోజుల పాటు జిల్లాలో ప్రజల ప్రాణ భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని "అరైవ్ అలైవ్ -- 2026"(2వ దశ) కార్యక్రమం ఓ ఉద్యమం లా విస్తృతంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వారం రోజుల పాటు అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సురక్షిత ప్రయాణం అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమంలో ముఖ్య లక్ష్యంగా తీసుకోబడింది.

క్యాంపెయిన్ తేదీలు:

22 ఫిబ్రవరి 2026 నుంచి 28 జనవరి 2026 వరకు మొత్తం 7 రోజుల పాటు జరగనున్నాయి

రోడ్డు భద్రత పై రోజు వారీ అవగాహన కార్యక్రమాలు:

DAY--1(22.02.2026) : ప్రచారం ప్రారంభం,అవగాహన దినం

రోడ్డు భద్రత పై సిబ్బంది బ్రీఫింగ్, సైన్‌బోర్డులు ఏర్పాటు, ప్రజలకు ప్రకటనలు

DAY--2(23.02.2026) : లేన్ డిసిప్లిన్ డ్రైవ్ దినం

తప్పుగా ఓవర్‌టేకింగ్ తనిఖీ, ఎడమ లేన్ డ్రైవింగ్ అమలు చేయడం

DAY--3(24.02.2026): హెల్మెట్ అమలు కార్యక్రమం

హెల్మెట్ తనిఖీ డ్రైవ్‌లు, పాఠశాలలు/మార్కెట్ల వద్ద అవగాహన

DAY--4(25.02.2026):సీట్‌బెల్ట్ అమలు కార్యక్రమం దినం

ప్రధాన కూడళ్లలో నాలుగు చక్రాల వాహనాల తనిఖీలు

DAY--5(26.02.2026): మద్యం సేవించి వాహనం నడపడం నిరోధ దినం

రాత్రి పూట ప్రత్యేక డ్రైవ్‌లు, బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తారు.

DAY--6(27.02.2026):కంటి పరీక్ష శిబిరాల దినం


భారీ వాహన డ్రైవర్లకు శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, కళ్లజోళ్లు పంపిణీ

DAY--7(28.02.2026): డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన ఒ ముగింపు దినం

అవగాహన సమావేశాలు, పీపీటీ కార్యక్రమాల నిర్వహణ

## పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### పోచమ్మ విగ్రహం అందించే అదృష్టం నాకు కలగడం సంతోషం





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ మండలంలోని కౌట బి గ్రామంలో గల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడంలో కౌట గ్రామం ముందుంటుందని, ఎల్లవేళలా ఇలాగే ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. గ్రామస్తుల ఐక్యతతో గ్రామంలో అన్ని సౌకర్యాలు సాధిస్తున్నారని, అలాగే పోచమ్మ తల్లి విగ్రహం కావాలని కోరగా తక్షణమే 51 వేల రూపాయలు అందజేసే భాగ్యం అదృష్టం నాకు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, విడిసి చైర్మన్, రమణ రెడ్డి, సాగర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్వీస్ రోడ్డు పనులు చేయించిన కౌన్సిలర్



భువనగిరి : అమృత్ తెలంగాణ:భువనగిరి పట్టణం లోని 12 వార్డ్ లో పగిడిపల్లిలో గత 15 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సర్వీస్ రోడ్డును కడమంచి రాములు ఇంటి దగ్గర ఆగిపొగ, వారి కుటుంబ సభ్యులతో కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ మాట్లాడి, సర్వీస్ రోడ్డును క్లియర్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ .. గ్రామ పెద్దలు యూత్ సభ్యులు అందరూ కలిసి ఆ సర్వీస్ రోడ్లు క్లియర్ చేశామని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డ్ అభివృద్ధి చేస్తానని ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 22 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుంచి యథావిధిగా తిరిగి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులు సమర్పించదలిచిన వారు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై నేరుగా అధికారులకు తమ దరఖాస్తులను అందజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ఎస్ ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఉద్రిక్తత

### కామారెడ్డి వెళ్తున్న ఎమ్మెల్యే ను అడ్డుకున్న పోలీస్ లు పోలీస్ లకు, కార్యకర్తలకు బహబహి ఎమ్మెల్యే ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రతినిధి కామారెడ్డిలో ఎమ్మెల్యే కాఎస్ ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఉద్రిక్తత కామారెడ్డి వెళ్తున్న ఎమ్మెల్యే ను అడ్డుకున్న పోలీస్ లు పోలీస్ లకు, కార్యకర్తలకు బహబహి ఎమ్మెల్యే ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు కామారెడ్డిలో ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పై జరిగిన దాడికి నిరసిస్తూ సంఘీభావం తెలపడానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తన నివాసం నుండి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులకు పోలీసుల మధ్య బహబహి జరిగింది.. తమ నాయకుడు కామారెడ్డి వెళుతుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎమ్మెల్యేను గృహనిర్బంధం లో ఉంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతుందన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగాన్ని ఖుని ని చేసిందన్నారు. గత పది ఏళ్లగా కెసిఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇద్దరు తోడు దొంగలని ప్రజాస్వామ్య విలువలను కాల రాస్తున్నారన్నారు.

రాజాసింగ్ వచ్చేవరకు ఆవిష్కరణ చేసేది లేదు

తమ సహచర ఎమ్మెల్యే రాజాసింగ్ ఓలా గ్రామానికి విగ్రహావిష్కరణకు వస్తుంటే పోలీసులు తూఫ్రాన్ లో అరెస్టు చేయడం ఏంటని ఎమ్మెల్యే పటేల్ మండిపడ్డారు. రాజాసింగ్ వచ్చేవరకు విగ్రహాన్ని ఆవిష్కరించేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట బైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుటేపల్లి వెంకటరమణారెడ్డి పై జరిగిన దాడికి నిరసిస్తూ సంఘీభావం తెలపడానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తన నివాసం నుండి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులకు పోలీసుల మధ్య బహబహి జరిగింది.. తమ నాయకుడు కామారెడ్డి వెళుతుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎమ్మెల్యేను గృహనిర్బంధం లో ఉంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతుందన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగాన్ని ఖుని ని చేసిందన్నారు. గత పది ఏళ్లుగా కెసిఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇద్దరు తోడు దొంగలని ప్రజాస్వామ్య విలువలను కాల రాస్తున్నారన్నారు.






బిజెపి ఎమ్మెల్యే కార్యకర్తలను పోకుండా నిరోధించిన పోలీసులు

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో స్థానిక సర్పంచ్ గండ్రత్ అరుణ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

### ఇందిరమ్మ ఇళ్లలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురండి - ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తాంసి మండలంలోని కప్పర్ల గ్రామంలో లబ్ధిదారులు ఏలేటి లక్ష్మీ గంగారెడ్డి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం గ్రామస్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కల సాకారం కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజంగా నిరుపేదలకు ఆశ్రయం కల్పించే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తానని, ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాంసి మండల అధ్యక్షుడు కౌడల నారాయణ, కప్పర్ల సర్పంచ్ గండ్రత్ అరుణ్, వార్డు సభ్యులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి నాయకులు యండి సద్దాం, మండల యువజన అధ్యక్షుడు శేఖర్, నిఖిల్ తదితరులు ఉన్నారు

## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకి ఘన సన్మానం

ఆలేరు టౌను :అమృత్ తెలంగాణ: ఆలేరు పట్టణంలో ఆదివారం కురుమ సంఘం కార్యాలయం వద్ద, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పురపాలక సంఘం చైర్మన్, బీజని బాలమణి భాస్కర్, కౌన్సిలర్లు బీజన కళ్యాణి మధు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జట్ట నీరజ సిద్ధులను కురుమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జ్ఞాపికలు అందజేశారు. ఆలేరు మున్సిపల్ చైర్మన్ గా, కౌన్సిలర్ గా, పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకాంటి రవీందర్, సంగం నాయకులు ఎగ్గిడి మల్లయ్య, ఎగిడి ఉప్పలయ్య, జూకంటి ఉప్పలయ్య, బందెల విష్ణుమూర్తి, ఎగిడి శ్రీనివాస్ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మల తొలగింపు




భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామములో ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ / వాలంటీర్స్ జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరంలో భాగంగా మూడవ రోజు యూనిట్-1 వాలంటీర్స్ గ్రామంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టుకొమ్మల తొలగించారు. బంగారు మైసమ్మ గుడి, బుగ్గ పోచమ్మ గుడి చుట్టూ వచ్ఛదనం పరిశుభ్రత కార్యక్రమాలు, అంబేద్కర్ విగ్రహం చుట్టుపక్కల ఉన్న చెత్త సేకరణ, తుక్కాపురం గ్రామం నుంచి ఏ జి ఐ గ్లాస్ కంపెనీ వరకు రోడ్డుకు అడ్డంగా ఉన్న కొమ్మల తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం పాండు, గ్రామపంచాయతీ సెక్రటరీ లోకేష్, ప్రోగ్రామ్ ఆఫీసర్ తోటకూరి రామకృష్ణ, ఉప సర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, మాజీ సర్పంచ్ పుట్ట వీరేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ గౌడ్ వార్డు మెంబెర్స్ జనగాం ఇందిరమ్మ, రత్నాపురం శ్రీకాంత్ ,జనగాం మహేష్, రాసాల శరత్ యాదవ్, ముంత కృష్ణవేణి, రమేష్, దొమ్మటి భాగ్య లక్ష్మి, దేవేందర్, ఎల్లకొండ అలివేలు రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు జనగాం యాదయ్య జనగాం మహేష్ రాసాల రాజు యాదవ్, రొండ్ల బాలయ్య, రాసాల క్రాంతి యాదవ్, మాకొలు భాను యాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 వాలంటీర్స్ పాలొగొన్నారు.

# ఘనంగా చింతల జన్మదిన వేడుకలు..



భువనగిరి : అమృత్ తెలంగాణ: బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చింతల యువసేన, వారి అభిమానుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, రాయగిరిలోని సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల యువసేన నాయకులు మాట్లాడుతూ.. వెంకటేశ్వర రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ శ్రీ యాదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి ఆశీస్సులతో భవిష్యత్తులో వారు ఎన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలపు విజయ్, దండబోయిన బలరాజ్ యాదవ్, గాజుల నవీన్, పల్లెపాటి రవికుమార్, ఎలిమినేటి మహేంద్ర రెడ్డి, దోషపాటి హరీష్, కూదే శ్రీశైలం, మోతే మనోహర్, నాగారం నరేష్, చింతల యువసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# వావిలాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



నెల్లికుదురు కల్లుగీత కార్మిక సంఘం సభ్యుల సమస్యలు తక్షణ పరిష్కించి పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా ను వెంటనే అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి రమణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్లు డిమాండ్ చేసినట్టు తెలిపారు. ఆదివారం వావిలాల గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సమావేశం లో మాట్లాడారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వీరుడు బహుజనులను కలుపుకొని 12 మంది సైన్యం ఏర్పాటు చేసుకొని వారితోపాటు 200 మంది సైన్యాన్ని కలుపుకొని కోటాలను చేయచుకుంటూ పేదల పక్షం నిలబడి పోరాడిన మహానుభావుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన విగ్రహాన్ని ఈ వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసుకొని కులస్తులు కుల బాంధవుల ను పిలుచుకొని అంగరంగ వైభవంగా ఆ గ్రామంలో పండుగ వాతావరణ లో నెలకొన్న విధంగా కులస్తు లతో విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ విగ్రహ దాత కందిమల్ల సతీష్ స్టేజి దాదా నరేష్ లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి గౌడ కులస్తుల కు మీ వంతు సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు అని అన్నారు. పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే ఇవ్వకపోతే త్వరలోనే అసెంబ్లీ ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గౌడ కులస్తులకు పెన్షన్ సేఫ్టీ మోకు బ్యాంకులో రుణాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో ముందుండి పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,జిల్లా అధ్యక్షుడు గౌని వెంకన్న ,కార్యదర్శి యమగాని వెంకన్న, మండల అధ్యక్షుడు వీరగాన్ని మల్లేశం గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ, ఆ గ్రామ సొసైటీ అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు సురుగు రాజేష్, పెరుమళ్ళ వెంకన్న ,గొల్లపెల్లి యాదగిరి,రాగిపెల్లి వెంకటేశ్వర్లు, బైరు యుగంధర్,నల్లమాస సోమన్న,మద్దెల శోభన్ బాబు ,దేశగాని యాకయ్య,బిక్షం, శ్యాముకూరి వెంకన్న,తాళ్ల వీరయ్య,గుండగాని చిన్న వెంకన్న,మద్దెల రాజేష్ నల్ల మాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డి ఆత్మీయ సమ్మేళనం




నెల్లికుదురు :అమృత్ తెలంగాణ: మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆది రెడ్డి తెలిపారు. ఆదివారం రెడ్డి సంగం సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు రెడ్డి సహకార సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి సంఘం నుండి గెలుపొందిన సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు అని అన్నారు. మన సంఘం అభివృద్ధి కోసం మనమందరం ఐక్యంగా ఉండి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. సంఘం సమస్యలను గుర్తించి పరిష్కార మార్గంగా ముందుకు సాగుతున్నామని ప్రతి రెడ్డి వ్యక్తి ఏ ఆపదలో ఉన్న ఏ సమస్య వచ్చినా అందరం ఐక్యంగా ఉండి ప్రతి ఒక్క వ్యక్తి అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వెన్నం క్రాంతి కుమార్ రెడ్డి, ట్రెజరర్ సొంటి రెడ్డి వీరారెడ్డి, నాయకులు ఏదేళ్ల యాదవ రెడ్డి, నాయని సత్యపాల్ రెడ్డి, బీరవెల్లి యాదగిరి రెడ్డి, పర్నే ప్రభాకర్ రెడ్డి, తోపాటు వివిధ గ్రామాల రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు మేము అర్హులం కాదా.?



మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తమ పేర్లు రాలేదని, తాము అర్హులం కాదాని మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన రేపాల వసంత-రాములు, భూషనవేన రమ-రమేష్ దంపతులతోపాటు పలువురు నిరుపేద కుటుంబాలు ప్రశ్నించాయి. ఆదివారం తాడిచెర్ల రైతువేదికలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చెసిన నేపథ్యంలో తమ పేర్లు రాలేదని ఆందోళన చెందారు. ప్రభుత్వం, సంబంధించిన అధికారులు ప్రకటించిన జాబితాలో అనర్హుల పేర్లు వచ్చాయని, అర్హులమైన తమ పేర్లు ఎందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధించిన హౌసింగ్ ఉన్నతాధికారులు పట్టించుకోని జాబితా నుంచి అనర్హులను తొలగించి, అర్హులైన తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వేడుకొన్నారు.

# ఘనంగా సవార్ లచ్చమ్మ వేడుక



నెల్లికుదురు : అమృత్ తెలంగాణ: మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో సవార్ లచ్చమ్మ తల్లి వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ మాధరి ప్రశాంత్ తెలిపారు. ఆదివారం ఆ గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సవర్ లచ్చమ్మ తల్లి వేడుక సందర్భంగా గ్రామ ప్రజలు మొక్కిన మొక్కుల ను చెల్లించి నూతన కోరికలను కోరుకున్నట్లు తెలిపారు. ఆ తల్లి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఉండి పాడే పంటలు చల్లగా ఉండేటట్లు ఆశీర్వదించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామగిరి సుమన్, మాజీ వార్డు మెబార్స్, అరపెల్లి రాంచంద్రు, బందు రాములు, అరపెల్లి శ్రీనివాస్, మరియు కుల పెద్ద ఎడ్ల వెంకన్న, బిరెల్లి శివ, బందు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకప్ అథ్లెటిక్స్‌లో భూపాలపల్లి క్రీడాకారుల మెడల్స్ పంట




కాటారం :అమృత్ తెలంగాణ: రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్ క్రీడా పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, కార్యదర్శి పూతల సమయ్యలు హర్షం వ్యక్తం చేశారు. హనుమకొండ జవహర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో అండర్--16 షాట్‌పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సమన్విత, అండర్--18 లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన అన్వితతో పాటు పలు విభాగాల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ఈరోజు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు క్రీడా మౌలిక వసతుల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి మాట్లాడుతూ, రాష్ట్ర నలుమూలల నుంచి 1600 మంది అథ్లెట్లు పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, డివైస్ ఓ అశోక్, క్రీడాభిమానులు నవీన్ రావు, రామ్ నారాయణ, మధుకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని విజేతలైన క్రీడాకారులను అభినందించారు.

# పేదలకు కూడు, గూడు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: పేదలకు కనీస అవసరాలైన తినడానికి కూడు, ఉండడానికి గూడు ఏర్పాటు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ట్రేడ్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు. ఆదివారం తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ ఆధ్వర్యంలో రైతువేదికలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ళలో తినడానికి సన్నబియ్యం, నివాసం ఉండడానికి ఇందిరమ్మ ఇళు ్ళ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. అనంతరం ట్రేడ్ చైర్మన్, ఈజీఎస్ సభ్యుడు, గ్రంథాలయ చైర్మన్ వలను సర్పంచ్, ఉప సర్పంచ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో చిన్నతూండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, వార్డు సభ్యులు వొన్న తిరుపతి రావు, ఇందారపు చెంద్రయ్య, సారయ్య, అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేట మున్నూరు కాపులు కాంగ్రెస్ కే వెన్నుదన్ను: ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ:అశ్వారావుపేట మున్సిపల్ ఛైర్పర్సన్,వైస్ ఛైర్పర్సన్ లు గా భార్యా భర్త లే ఎన్నిక కావడం రాష్ట్రంలోనే మొత్తం చర్చనీయాంశం అయిందని ఎమ్మెల్యే జారె అన్నారు. ఆదివారం మండలంలోని సత్య సాయి కళ్యాణ మండపంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కురిశెట్టి నాగబాబు అధ్యక్షతన చేపట్టిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తో ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆదరణ దక్కాలంటే గెలుపొందిన ప్రతీ వార్డ్ కౌన్సిలర్ అకుంఠిత దీక్షతో పనిచేసిన నాడే ఆదరణ దక్కుతుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడటం ఈ మున్సిపాలిటీ ని గెలిపించుకోవడం తనకు పెద్ద టాస్క్ గా మారిందన్నారు. గెలుపు గుర్రాల కి సీట్లు కేటాయించి గెలిపించుకున్నామన్నారు. అందులో భాగంగానే పట్టణంలో బలమైన సామాజిక వర్గం మున్నూరు కాపులకు ఆరు సీట్లు కేటాయించగా 100% స్ట్రైక్ రేట్ తో ఆరింటిని గెలిచి కాంగ్రెస్ కు అండగా నిలబడ్డారన్నారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ విషయంలో భార్యాభర్తలకు ఏ విధంగా రెండు పదవులు కట్టబెడతారని రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా నిలిచిందన్నారు.తాను ఇచ్చిన మాట ప్రకారం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అధిష్టానాన్ని ఒప్పించుకొని మాట నిలబెట్టుకున్నారన్నారు.

ప్రజల ఆదరణ ఉన్నవారికి పదవులు కట్టబెడితే కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని వివరించారు.తనకు పట్టణంలో ఉన్న ప్రతి సమస్య తెలుసునని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అందులో భాగంగానే ఎనిమిదో వార్డులో ఉన్న కమ్యూనిటీ భవనానికి రూ. పది లక్షల రూపాయలు ఎమ్మెల్యే గ్రాంట్ నుండి కేటాయించడం జరిగిందన్నారు.అదేవిధంగా హైస్కూల్లో విద్యార్థులకు ట్రైనింగ్ హాల్ కోసం రూ. 25 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ ఫర్నిచర్ కోసం ఎమ్మెల్యే గ్రాంట్ నుండి రూ.25 లక్షల శాంక్షన్ చేసి ఫర్నిచర్ అందించడం జరుగుతుందన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ కొందరు పని కట్టుకొని కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడమే పనిగా పనిచేస్తున్నారని రాజకీయ విమర్శలు అనేవి ఎన్నికల వరకే ఉండాలన్నారు.ప్రజలకు అండగా ఉంటూ పని చేసుకుంటూ పోతే ఆ పనులే సమాధానం చెబుతాయని స్పష్టం చేశారు.

లప్రజలలో కాంగ్రెస్ పార్టీపై ఆదరణ పెరగటంతో ప్రతిపక్ష పార్టీలకు కంటిపై కునుకు లేకుండా పోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ, వీరబాబు మున్నూరు కాపు వార్డు కౌన్సిలర్లు ఆరుగురికి, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వైస్ సర్పంచుల కు సాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, స్టేట్ బాపట్ల మురళి, మున్సిపల్ చైర్ పర్సన్, జూపల్లి శశికళ, వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పాశం రామారావు, తాడేపల్లి రవి, బండారు శ్రీనివాసరావు, కట్ట శ్రీను, కొల్లు నాగు, సురేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ దమ్మపేట మండల నాయకులు అశ్వారావుపేట మున్సిపల్ ఛైర్పర్సన్,డిప్యూటీ ఛైర్పర్సన్ జూపల్లి శశికళ,రమేష్ బాబు దంపతులను శనివారం సన్మానించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్తులూరి వెంకట రామారావు,కక్కిరాల రమేష్,పసుమర్తి వెంకటేశ్వరరావు,పెరుమాళ్ క్రిష్ణమూర్తిలు సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు.

# భవిత కేంద్రం అల్టేషన్ పనులు నాసిరకం..



జుక్కల్ :అమృత్ తెలంగాణ: మండలంలో వికలాంగుల కొరకు విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సంబంధిత భవనంలో పలు పనులకు శ్రీకారం చుట్టారు. కేంద్రంలోని పైకప్పులు మరియు ఫ్లోరింగ్ , గోడలు, వాకింగ్ రోప్ మరమ్మత్తుల పనులకు గాను 10 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్టు తెలిసింది. వీటి పనుల నిమిత్తం మండలానికి సంబంధించిన ముఖ్యదారుడు కాంట్రాక్టు పనులను చేజిక్కించుకొని పనులు నాసిరకంగా నిర్వహిస్తున్నాడు. తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు కాజేయాలని ఉద్దేశంతో ఇక్కడ ఎవరూ పట్టించుకోరని పనులు చేపడుతున్నారు.ఇప్పటికే పాత ఫ్లోరింగ్ ను తొలగించి కొత్త ఫ్లోరింగ్ వేయడానికి పనులు చేయడం జరిగింది. స్థానికంగా లభించే ఇసుకతో పాటు దొడ్డి ఇసుకను వాడి పనులు చేపడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడంతో గుత్తేదారు ఆడింది ఆట పాడింది పాటగా పనులు నిర్వహణ జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న పనులపై శ్రద్ధ వహించి నాణ్యముగా పనులు నిర్వహించాలని భవిత కేంద్రం కు వచ్చే పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.


# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహా, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,




# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com